## వధూవరులకు మాజీ మంత్రి ఆశీర్వాదం

వధూవరులను ఆశీర్వదించిన మాజీమంత్రి హరీశ్‌రావు, మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

హుస్నాబాద్, నవంబర్ 8 : హుస్నాబాద్ పట్టణంలో జరిగిన పలు శుభకార్యాలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ శుక్రవారం హాజరయ్యారు. బీఆర్ఎస్ కౌన్సిలర్ పెరుక భాగ్యరెడ్డి గృహప్రవేశం కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని లక్ష్మీ గార్డెన్స్‌లో జరిగిన న్యాయవాది పిట్టల దేవదాసు కూతురు సంపూర్ణలక్ష్మీ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితా వెంకట్, వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, స్థానిక కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

**వివాహానికి హాజరైన ఎమ్మెల్యే పల్లా**

కొమురవెల్లి, నవంబర్ 8 : మండలంలోని తపాస్‌పల్లికి చెందిన బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు కంకణాల సాయిబాబు వివాహం శుక్రవారం జరిగింది. ఈ వివాహానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. బీఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గదరాజు చందు, కొమురవెల్లి మండల యూ త్ మాజీ అధ్యక్షుడు పుట్ట కనకరాజు, ములు గు బాబు తదితరులు ఉన్నారు.

**వివాహ వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే**

అక్కన్నపేట, నవంబర్ 8: మండలంలోని పోతారం(జే) గ్రామ పరిధిలోని తురక వానికుంటలో బోడ కనుకారెడ్డి నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి, రేగొండ గ్రామానికి చెందిన గంగారబోయిన మేనకోడలు వివాహానికి బీఆర్ఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ మాలోతు లక్ష్మీ, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి, మాజీ జడ్పీటీసీ మాలోతు బీలునాయక్, కందుల రాంరెడ్డి,లింగాల శ్రీనివాస్, యాస శ్రీనివాస్, ఎండీ అన్వర్‌పాషా తదితరులు ఉన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

అక్కన్నపేట: రేగొండలో వివాహ వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే

## మధ్యాహ్నభోజన కార్మికుల ధర్నా

బెజ్జంకి, నవంబర్ 8 : మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు శుక్రవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి మీసం లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా రూ.10 వేల జీతాన్ని కార్మికులకు అందించాలన్నారు. గుడ్డుకు ప్రభుత్వం రూ.5 ఇస్తుందని మార్కెట్ ధర రూ.6.30 ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. సీఐటీ మండలకార్యదర్శి రూపేశ్, కార్మికులు సూరవ్వ, రామవ్వ, రాజవ్వ, అనిత, లక్ష్మి, సరిత, రేణుక, భూలక్ష్మి, వజ్రవ్వ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న మధ్యాహ్నభోజన కార్మికులు

## ఆయిల్ పామ్‌తో రైతులకు ఆదాయం

దుబ్బాక, నవంబర్ 8 : ఆయిల్‌పామ్ సాగుతో రైతులు ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని దుబ్బాక ఏవో ప్రవీణ్ సూచించారు. శుక్రవారం దుబ్బాక మండలం హబ్షీపూర్, పెద్దగుండవెల్లి , చీకోడు గ్రామాల్లో ఆయిల్ పామ్ తోటలను వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించారు. ప్రస్తుతం తోటలు 20 నుంచి 30 నెలల వయస్సులో గెలలు వచ్చే దశలో ఉన్నాయని అధికారులు తెలిపారు. వ్యవసాయాధికారులు అన్వేష్, అరవింద్, ఏఈవోలు మహేశ్, సంతోష్, సంధ్య, రైతులు పాల్గొన్నారు.

**మద్దూరులో..**

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్8 : ఆయిల్‌పామ్ సాగు వల్ల రైతులు అధిక లాభాలు పొందవచ్చునని మద్దూరు మండల వ్యవసాయ శాఖ అధికారి బూరెల రామకృష్ణ అన్నారు. శుక్రవారం మద్దూరు మండల కేంద్రంలోని రైతు బియ్య సిద్ధులు సాగు చేసిన ఆయిల్‌పామ్ పంటను వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో రామకృష్ణ మాట్లాడుతూ పంట నూనెల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలంటే ఆయిల్‌పామ్ పంటను సాగు చేసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రాజు, రైతులు పా ల్గొన్నారు.

దుబ్బాక : హబ్షీపూర్‌లో ఆయిల్‌పామ్ సాగును పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

## సీఎం పుట్టిన రోజున పూజలు ఎందుకు చేయాలి

**బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జి ఆకుబత్తిని రాము**

సిద్దిపేట, నవంబర్ 8: సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రం మొత్తం పూజలు చెయ్యాలని కాంగ్రెస్ నాయకులు అనడం విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి ఆకుబత్తిని రాము అన్నారు. శుక్రవారం సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి, యువజన నాయకులు దాసరి రమేశ్, పాపిగారి నరేశ్, కొండిల్లా రాజు కందికట్ల పరుశరాములుతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో మీరు ఇస్తానన్న ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇవ్వనందుకు పూజలు చేయాలా అని ప్రశ్నించారు. హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసినందుకు సీఎం పుట్టిన రోజున పూజలు చేయాలా అని ప్రశ్నించారు. ఈమోసాలపై కాంగ్రెస్ పార్టీ ఒక్క సారి ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

## ప్లాస్టిక్‌తో పర్యావరణానికి హాని..

సిద్దిపేట, నవంబర్ 8 : పట్టణంలో ప్లాస్టిక్ నిషేధంలో ఉందని, కావున వాణిజ్య వర్తక వ్యాపారస్తులు అందరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని వాణిజ్య, వర్తక, వ్యాపారులతో మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధించి ఎకోలాస్టిక్ వాడాలని సూచించారు. ప్లాస్టిక్ నిషేధం వలన పర్యావరణాన్ని కాపాడుకోవడమే కాకుండా భవిష్యత్ తరాల కోసం ప్లాస్టిక్ తప్పనిసరిగా నిషేధించాలన్నారు. సమావేశానికి వచ్చినటువంటి వర్తక వాణిజ్య వ్యాపారస్తులు సైతం తాము ప్లాస్టిక్ నిషేధానికి తమ వంతు కృషి చేస్తూ సహకరిస్తామన్నారు. సమావేశంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్లు, పట్టణంలోని వాణిజ్య వర్తక వ్యాపారస్తులు పాల్గొన్నారు.

వర్తక వ్యాపారుల సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్

## ప్రతిభా పురస్కారానికి కవులు ఎంపిక

సిద్దిపేట టౌన్, నవంబర్ 8 : తెలుగు సాహిత్య పీఠం విశిష్ట ప్రతిభా పురస్కారానికి సిద్దిపేటకు చెందిన కవులు లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు ఎంపికైనట్లు సాహిత్య పీఠం అధ్యక్షుడు రామదాసు శుక్రవారం తెలిపారు. తెలుగు సాహిత్య పీఠం 14వ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఆదివారం పురస్కారం అందుకోనున్నారు.

# బాధ్యతగా సర్వేను పూర్తి చేయాలి

గజ్వేల్, నవంబర్ 8 : సామాజిక ఆర్థిక, కుల, గణన సర్వేలో భాగంగా మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో ప్రతి ఇంటికెళ్లాలని బాధ్యతగా సర్వేను పూర్తి చేయాలని ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేకాధికారి హరిచందన అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 20వ వార్డులో సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వేను కలెక్టర్ మను చౌదరితో కలిసి పరిశీలించారు. రెండు రోజులుగా ఇంటింటికీ వేసిన స్టిక్కర్లను పరిశీలించి సర్వే నమోదు తీరును అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఎన్యూమరేటర్‌కు ఇచ్చిన ఇండ్లను తప్పకుండా పూర్తి చేయాల్సిన బాధ్యత వారిపైనే ఉందన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో సర్వే ఎలా ముందుకుసాగుతుందని ఆర్డీవో చంద్రకళ ద్వారా వివరాలు తెలుసుకున్నారు. అధికారులు ఎప్పటికప్పుడు సర్వేను పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ నర్సయ్య, తహసీల్దార్ శ్రవణ్ పాల్గొన్నారు.

**సర్వేను పరిశీలించిన ప్రత్యేకాధికారి హరిచందన**

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 8 : కుకునూరుపల్లి మండలంలోని రాంచంద్రపూర్‌లో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను జిల్లా ప్రత్యేకాధికారి హరిచందన(ఐఏఎస్), కలెక్టర్ మనుచౌదరితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేటర్లు చేస్తున్న సర్వేను అడిగి తెలుసుకోవడంతో పా టు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ, తహసీల్దార్ మల్లికార్జున్‌రెడ్డి, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

కొండపాక(కుకునూరుపల్లి) : రాంచంద్రపూర్‌లో ఎన్యూమరేటర్లను సర్వే వివరాలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా ప్రత్యేకాధికారి హరిచందన (ఐఏఎస్), జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**సర్వేను విజయవంతం చేయాలి**

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 8 : రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతం చేయాలని ధూళిమిట్ట మండల తహసీల్దార్ సింహచలం మధుసూదన్ కోరారు. ధూళిమిట్ట మండలంలోని దుబ్బతం డా, కొండాపూర్ తదితర గ్రామాల్లో సర్వే అధికారులు గ్రామాలలోని పలు ఇండ్లను సందర్శించి, డోర్లకు స్టిక్కర్లను అంటించారు. సమగ్ర ఇం టింటి కుటుంబ సర్వేకు ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు.

**హుస్నాబాద్‌లో..**

హుస్నాబాద్‌టౌన్, నవంబర్ 8 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే కూడా పట్టణంలో కొనసాగింది. కుల గణన సర్వే చేస్తున్న అధికారుల బృందం ఇంటింటికి వెళ్లి కుల గణనకు సంబంధించిన స్టిక్కర్లను వేసి కుటుంబ యాజమానుల పేర్లను నమోదు చేసుకున్నారు.

ధూళిమిట్ట మండలంలోని దుబ్బ తండాలోని ఓ ఇంటికి స్టిక్కర్‌ను అంటిస్తున్న అధికారులు

## విద్యార్థులు లక్ష్యసాధనలో ముందుండాలి

వర్గల్, నవంబర్ 8 : వర్గల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో చదువుతున్న విద్యార్థులు సెల్‌ఫోన్లు, సోషల్ మీడియాకు దూరంగా ఉండి తాము ఎంచుకున్న లక్ష్యసాధనలో ముందుకుసాగాలని డీఐఈవో రవీందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం వర్గల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో ఏర్పాటు చేసిన బుక్‌ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, క్లర్క్ కరుణాకర్ గౌడ్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

వర్గల్ లో బుక్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న డీఐఈవో రవీందర్‌రెడ్డి

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 8 : కొండపాక మండలంలోని తిమ్మారెడ్డిపల్లికి చెందిన పలువురు అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందగా బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం మాజీ సర్పంచ్ మల్లమారి రవీందర్, ఆత్మకమిటీ మాజీ డైరెక్టర్ సున్నం భాస్కర్‌తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కాశిరెడ్డి మహిపాల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వంగ శ్రీనివాస్‌గౌడ్, సాదుపల్లి కనకసేన గౌడ్, సాదుపల్లి నర్సింహులు గౌడ్, పిట్ల రాములు, పాండు, రాజు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## అంగన్‌వాడీ టీచర్లకు కనీస వేతనం అమలు చేయాలి

గజ్వేల్, నవంబర్ 8 : అంగన్‌వాడీ టీచర్లకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, గ్రాడ్యుటీ అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి పద్మ అన్నారు. శుక్రవారం మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేసి రిటైర్డ్‌మెంట్ అయిన వారికి రూ.2 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఏసీపీ

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 8 : కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం గజ్వేల్ ఏసీపీ పురుషోత్తంరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించడంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణ కోసం కూడళ్ల వద్ద ట్రాఫిక్ సిగ్నల్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సై శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

గజ్వేల్, నవంబర్ 8 : పాఠశాల దశలోనే విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రియాంక అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొడకండ్ల జడ్పీ పాఠశాల ఆవరణలో జాతీయ న్యాయసేవ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. అత్యంత అట్టడుగు వర్గాల వరకు న్యాయం చేరువ వ్వడమే న్యాయ సేవా సంస్థ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో హెచ్ఎంలు శ్రీశైలం, శ్రీనివాస్, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యుడు దేశబోయిన నర్సింహులు, లీగల్ సెల్ సిబ్బంది నరసింహ్మాచారి విద్యార్థులు పాల్గొన్నారు.

కొడకండ్లలో న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న జడ్జి ప్రియాంక

## ఇండస్ట్రియల్ పార్కుకు భూములు ఇవ్వం..

అక్కన్నపేట, నవంబర్ 8: మండలంలోని చౌటపల్లి స్టేజీ వద్ద చేపట్టే ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు తమ భూములు ఇవ్వమని చౌటపల్లికి చెందిన పలువురు రైతులు శుక్రవారం తహసీల్‌లో వినతి పత్రం అందజేశారు. దీంతో సుమారు 150 కుటుంబాలు రోడ్డున పడుతాయన్నారు. అక్కన్నపేట మండల కేంద్రంలో వందలా ఎకరాల ప్రభుత్వభూమి ఉందన్నారు. అక్కడి ఇండస్ట్రియల్ ఏర్పాటు చేస్తే అందరికి అనుకూలంగా ఉంటుందన్నారు.

తహసీల్‌లో సీనియర్ అసిస్టెంట్ కవితకు వినతి పత్రం అందజేస్తున్న రైతులు

## ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో 'మల్లన్న' విగ్రహ నమూనా ఏర్పాటు

చేర్యాల, నవంబర్ 8 : హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా దేవాదాయశాఖ రాష్ట్ర కమిషనర్ అదేశాల మేరకు హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి విగ్రహ నమూన ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈవో బాలాజీ శుక్రవారం తెలిపారు. హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో 10వ తేదీ వరకు కొనసాగనున్న ప్రత్యేక కార్యక్రమాల్లో స్వామి వారి విగ్రహ నమూనను భక్తులు దర్శించుకుంటారన్నారు. ఆలయ అర్చకుడు పడిగన్నగారి ఆంజనేయులు, మహాదేవుని మనోహర్, శివప్రసాద్, శివకుమార్, సిబ్బంది శ్రీనివాస్, లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో మల్లన్న నమూనా విగ్రహం

# ధాన్యం కొనుగోలు సాఫీగా చేపట్టాలి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి**

సిద్దిపేటకలెక్టరేట్, నవంబర్ 8: జిల్లాలో ధాన్యం కొనుగోలు సాఫీగా సాగేలా పర్యవేక్షించాలని మండల ప్రత్యేక అధికారులను జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో మండల ప్రత్యేక అధికారులతో ధాన్యం కొనుగోలుపై కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు దాదాపు 417 ధాన్య కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. ఇంకా ఎక్కడైనా కొనుగోలు కేంద్ర ప్రారంభించకపోతే వెంటనే ప్రారంభించి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**సమస్యలపై సమీక్ష**

మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్, ఆర్ అండ్ ఆర్ కాలనీ వాసుల సమస్యలు, గజ్వేల్ రెండు పడక గదుల సమస్యలు, గౌరవెల్లి రిజర్వాయర్ కాల్వల భూ సేకరణ సమస్యల పరిష్కించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్, ఆర్‌అండ్‌ఆర్ కాలనీ వాసుల నష్టపరిహారం, ఓపెన్ ప్లాట్ల అందజేత, ఆర్‌అండ్‌ఆర్‌లో మౌలిక వసతుల కల్ప న, గుడి, బడులకు సంబంధిత విషయాల గురించి వివరంగా చర్చించారు. జలాశయాల నిర్మాణం గురించి భూములు ఇచ్చిన ప్రతి ఒక్కరికి దశల వారీగా న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోలకు సూచించారు. సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ ఆర్డీవోలు, ఆయా మండల తహసీల్దార్లు ఉన్నారు.

## మహాపాదయాత్రకు తరలిన మాల కులస్తులు

హుస్నాబాద్, నవంబర్ 8: ఎస్సీల వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ నిర్వహిస్తున్న మహాపాదయాత్ర హుస్నాబాద్ నియోజక వర్గంలోని ఎల్కతుర్తికి చేరుకున్న సందర్భంగా శుక్రవారం సంఘీభావం తెలిపేందుకు హుస్నాబాద్ నుంచి అధికసంఖ్యలో మాల కులస్తులు తరలివెళ్లారు. ఎస్సీల వర్గీకరణను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ చౌరస్తాలో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు, నాయకులు కిశోర్, కిష్టస్వామి, బాలయ్య, సుమన్, రాములు, రమేశ్, జాల శ్రీనివాస్, రాజయ్య, ఎల్లయ్య, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## కోదండ రామాలయ అభివృద్ధి పనులు ప్రారంభం

హుస్నాబాద్‌రూరల్, నవంబర్ 8 : మండలంలోని పొట్లపల్లిలోని కోదండరామాలయ అభివృద్ధి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ హయాంలో రూ. 40 లక్షలు ఆలయ అభివృద్ధికి మంజూరు కాగా శుక్రవారం ఆలయ ఆవరణలో ప్రత్యేక పూజలు చేసి గ్రామానికి చెందిన పలువురు నాయకులు పనులను ప్రారంభించారు. నాయకులు కర్ర రవీందర్‌రెడ్డి, గాజుల చంద్రయ్య, కొమ్మెర నర్సింహారెడ్డి, కానుగుల మోహన్, శ్రీను, వెంకటస్వామి, మాడిశెట్టి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న నాయకులు

## ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

కొమురవెల్లి, నవంబర్ 8 : మండలంలోని మర్రిముచ్చాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జిల్లా ప్రత్యేకాధికారి హరిచందన, జిల్లా కలెక్టర్ మనుచౌదరితో కలిసి పరిశీలించారు. కొనుగోలు వేగవంతం చేయడంతో పాటు రైతుఖాతాల్లో డబ్బులు త్వరగా జమ చేయాలని నిర్వహకులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మానారాయణ, డిప్యూటీ తహసీల్దార్ వేణుగోపాల్, పలు శాఖల అధికారులు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

మర్రిముచ్చాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి హరిచందన

## చట్టాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

హుస్నాబాద్, నవంబర్ 8: చట్టాలపై ప్రతి ఒక్కరూ సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని హుస్నాబాద్ మున్సిఫ్‌కోర్టు జడ్జి కృష్ణతేజ్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ స్కూల్‌లో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానంలో స్థిరపడాలన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మురళీమోహన్, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న జడ్జి కృష్ణతేజ్

## సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

సిద్దిపేట టౌన్, నవంబర్ 8 : సిద్దిపేట సరస్వతీ శిశుమందిర్‌లో ఈనెల 10న మాతృమూర్తుల సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామని మాతృ మండలి సంయోజక్ ప్రసన్న తెలిపారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ సమ్మేళనంలో తల్లి పాత్ర, గొప్పదనం తదితరల వాటిని వివరిస్తామన్నారు. సమావేశంలో అనిత, కల్పన, సుజాత,నాగమణి,మాధవి,వాసవి,పద్మ,వనజ,జ్యోతి, సౌమ్య,భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు అదృశ్యం

తొగుట, నవంబర్ 8 : ఇంటి నుంచి వెళ్లి రెండు నెలలుగా ఓయువకుడు తిరిగిరాని సంఘటన తొగుట మండలం వెంకట్రావుపేట గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తొగుట ఎస్సై రవికాంతరావు తెలిపిన వివరాల ప్రకారం.. వెంకట్రావుపేట గ్రామానికి చెందిన ఈదుగళ్ల కుమార్ (28) వ్యవసాయం చేసుకుంటూ తల్లిదండ్రుల వద్దనే ఉంటున్నాడు. తల్లిదండ్రులకు చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయాడు.. రెండు నెలలు గడుస్తున్నా ఆచూకీ లభించలేదు. దీంతో తండ్రి ఈదుగల్ల మల్లయ్య తొగుట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై రవికాంతరావు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పంటలు పరిశీలించిన శాస్త్రవేత్తలు

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 8 : కుకునూరుపల్లి మండలంలోని చిన్నకిష్టాపూర్‌లో శుక్రవారం ఏరువాక శాస్త్రవేత్త డాక్టర్ పల్లవి, వ్యవసాయాధికారి గోవింద రాజుతో కలిసి వరిసాగును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి పంటలో పీఎస్‌బీ వాడటం వల్ల నేలలో ఉన్న భాస్వరం ఎరువును కరిగించి మొక్క వేళ్లకు అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్డీవోకు రైతుల వినతి

హుస్నాబాద్‌రూరల్, నవంబర్ 8 : ఇండస్ట్రియల్ పార్క్ పేరిట ప్రభుత్వం తమ భూములు లాక్కోవద్దంటూ అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన కొందరు రైతులు శుక్రవారం హుస్నాబాద్ ఐవోసీ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించి ఆర్డీవో రామ్మూర్తికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు వెల్ది రంగారావు, ఆవుల పెద్ద వెంకటయ్య, ఇల్లందుల జంపయ్య, గాదర్ల కుమారస్వామి, ఇల్లందుల రమేశ్, సుద్దాల రాజమౌళి తదితరులు ఉన్నారు.

## ఆర్యవైశ్య సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక

కొమురవెల్లి, నవంబర్ 8 : కొమురవెల్లి మండల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీని శుక్రవారం కొమురవెల్లి మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం మండల నూతన అధ్యక్షుడిగా ఉప్పల చంద్రం, ప్రధానకార్యదర్శిగా అంబడిపల్లి నాగరాజు, సెక్రటరీగా చింతకింది మల్లయ్య, యూత్ అధ్యక్షుడిగా అంబడిపల్లి ఈశ్వర్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఆర్ఎంపీలు పరిధికి మించి చికిత్స చేయొద్దు

**సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను**

సిద్దిపేట, నవంబర్ 8 : ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్లు పరిధికి మించి